నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | డిసెంబర్ 20, 2023 | www.navatelangana.com

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల జేఏసీ చైర్మన్ కే రామచంద్రయ్య చైర్మన్ యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో శంకర్ కి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్ఏలుగా పని చేస్తున్న వారిని వివిధ శాఖలలో సర్దుబాటు చేశారని తెలిపారు. ఇప్పటివరకు వీఆర్ఏలకు ఎంప్లాయ్ ఐడి లు ఇవ్వ లేదని, వేతనాలు ఇవ్వడం లేదని,వేతనాలు అందక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు.ఈ ప్రభుత్వంలోనైనా పూర్వ వీఆర్ఏలకు ఎంప్లాయ్ ఐడి లు, మరణించిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. 55 సంవత్సరం నుండి 61 సంవత్సరములు లోపు వారిని రిటైర్మెంట్ చేసి వారి స్థానంలో ఎలాంటి షరతులు లేకుండా వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏలకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు ఎండి మునీర్ రాధికా రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శంకర చెరువు నుంచి నీటిని విడుదల చేయాలి



నవతెలంగాణ- హన్వాడ
మండల పరిధిలోని తిరుమ లగిరి గ్రామంలో ఉన్న శంకర చెరువు నుంచి యాసంగి పంట చేయ డానికి నీటిని విడుదల చేయాలని తహసీల్దార్ కు రైతులు మంగళవారం వినతి పత్రం అంద జేశారు.ఈ కార్యక్రమానికి సీపీ ఐ(ఎం) నాయకులు లక్ష్మయ్య హాజరై మాట్లాడారు... ఈ చెరువు కింద 120 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. అందులో ఎక్కువ మంది చిన్న సన్న కారు రైతులు ఉన్నారని అన్నారు. కొంతమంది ధనికులు చెరువు కింద వ్యవసాయ బోర్లు ఉండటం వల్ల చెరువు నీటిని విడుదల చేస్తే బోర్లు ఎండిపోతాయని, అందుకు అడ్డు తగులుతున్నారన్నారు. నీటిని విడుదల చేయకపోతే గ్రామంలో సుమారు 40 మంది రైతులు నష్టపోతారని అంతేగాక పనులు చేసుకునే కూలీలకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. వెంటనే నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తేపురం బాల కిష్టయ్య, పి వెంకటయ్య, రేణి ,వెంకటయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఆటో కార్మికులకు న్యాయం

- పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధికారం కోల్పోయి మతిభ్రమించి ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ ఇతవ్ పలికారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించిన విషయం అందరికి తెలుసు అని వారు అన్నారు. దీనివల్ల ఆటో కార్మికుల ఉపాధి పూర్తిగా కోల్పోయిందని ఇక వారికి భవిష్యత్తులో అన్నట్లుగా మంత్రి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన మాట్లాడిన పది నిమిషాలలో 20 సార్లు ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దు చేసుకోవద్దు అని చెప్పడం చూస్తుంటే ఆయననే ప్రోత్సహిస్తున్నట్లు ఉందన్నారు. ఒక్క ఆటో కార్మికుడు చనిపోయిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వారి పాలనలో కరోనా సమయంలో ఉపాధి కోల్పోయి ఏడాది పాటు ఇంట్లో కూర్చున్న ఆటో కార్మికులను ఎందుకు ఆదుకోలేదని వారు ప్రశ్నించారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు, ఏడాదికి 12, ఆర్థిక సాయం అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆటోనగర్ ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ త్యాగాలను మరువకూడదు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
ఆంగ్లేయుల పాలన నుంచి జాతిని విముక్తి చేయడం కోసం షహీద్ అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ప్రాణ త్యాగాలను మరువకూడదని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ మోసీన్ ఖాన్ ఆధ్వర్యంలో అష్ఫాఖుల్లాఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ ప్రాణత్యాగం చేసిన రోజును పురస్కరించుకొని వారికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ముఖ్యంగా స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ కంటే నాలుగేళ్ల ముందు ఉరితీయబడ్డ అష్ఫాఖుల్లాఖాన్ చరిత్రను పాలకులు మరుగున పరచడం హేయమైన చర్య అన్నారు. సహాయ నిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమాలకు నిధులు లేక బలహీనపడుతున్న సమయంలో ఆంగ్లేయ పాలకులు అక్రమంగా రైలులో తరలిస్తున్న ప్రజాధనాన్ని కైవసం చేసుకొని పోరాటాన్ని కొనసాగించాలన్న సంకల్పంతో కాకోరి స్టేషన్లో అడ్డగించిన కేసును దేశద్రోహం కింద నమోదు చేసి అష్ఫాఖుల్లాఖాన్ ను, రాంప్రసాద్ బిస్మిల్, రాజేంద్ర లహరి, ఠాకూర్ రోషన్ సింగ్ లను ఉరితీశారని గుర్తుచేశారు. ఆ సంఘటనలో పాల్గొన్న తన సహచరులు పదిమందిని కేసు నుంచి తప్పించాలన్న ఉద్దేశంతో నేరాన్ని తనపై మోపుకొని దేశం కోసం ప్రాణాలర్పించిన అష్ఫాఖుల్లా ఖాన్ త్యాగధనుడని కీర్తించారు. ఆయన పోరాట పటిమను భావితరాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. కాని ఈ రోజు దేశంలో మతతత్వశక్తులు ముస్లిం స్వాతంత్ర్య పోరాట యోధుల చరిత్రను కాలగర్భంలోకి కలపడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఇలాంటి చర్యలకు ముస్లిం సమాజం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా 'ముస్లిం సంఘాల ప్రతినిధులు మోసీన్ ఖాన్, అబ్దుల్ హాదీ, జాకీర్ అడ్వకేట్, రఫీక్, ఎం.ఎ.జకీ, తకీ హుస్సేన్ అహ్మద్ సనా, షేక్ అబ్దుల్లా, హాఫీజ్ ఇద్రీస్, అన్సార్, ఈసా అమూది, ఇబ్రాహీం ఖాద్రీ, తయ్యబ్ బాష్వార్, ఇమ్రాన్ షరీఫ్, మొయిజ్, అబ్దుల్లా సున్నీ, జహంగీర్ పాషా ఖాద్రీ, ఖాజామైనద్దీన్, యూసుఫ్ పాల్గొన్నారు.

బాలానగర్ విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

నవతెలంగాణ - బాలానగర్
బాలానగర్ మండల విశ్వబ్రహ్మణ సంఘం నూతన అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా మాధవాచారి (బోడజనంపేట) మంగళవారం మండల విశ్వబ్రహ్మణ సంఘం పెద్దలు యువకులు సభ్యులు సమక్షంలో ఎన్ను కున్నారు. అలాగే మాజీ అధ్యక్షుడు మనోహర్ చారి సంఘం పెద్దలు యువ కులు సభ్యులు పూలమాల శాలువ తో సన్మానిస్తూ వీడ్కోలు పలికారు. పలు వురు సంఘం నాయకులు విశ్వబ్రాహ్మణ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం దగ్గర నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.



పంట విరామం

యాసంగి పంటలకు నీళ్లు వదలుతారా.. లేక పంటలకు విరామం ప్రకటిస్తారా.. తక్కువ నీటితో సాగు చేసేందుకు ఆరుతడి పంటలకైనా సాగునీరు ఇవ్వడం లేదు. శ్రీశైలం, జూరాల, కోయిల్‌సాగర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి పడిపోయాయని, రబీకి సాగు నీరు ఇవ్వలేమని సాగునీటి అధికారులు చెబుతున్నారు.ఇటీవలనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఉమ్మడి జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మొక్కపెసర,మినుమువంటి ఆరుతడి పంటలకైనా..సాగునీరు ఇవ్వాలని రైతు సంఘాలు కోరారు.

- నూతన ఎమ్మెల్యేల మాటవినని అధికారులు
- రబీ సాగు ప్రశ్నార్థకం
- జూరాల,శ్రీశైలం, కోయిల్‌సాగర్‌లో డెడ్ స్టోరేజ్
- ఆందోళనలో రైతాంగం
- ఆరతడి పంటలకైనా సాగునీటిని వదలాలి
- వనపర్తి రైతు సంఘం జిల్లా కార్యదర్శి డి. బాల్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
యాసింగి సాగుపై సందేహాలు నెలకొన్నాయి. వరికి అదును దాటిపోతున్న సమయంలో రైతులకు ఎటూతోయని స్థితి నెలకొన్నది. జూరాల, శ్రీశైలం, కోయిల్‌సాగర్ వంటి రిజర్వాయరులో నీటి మట్టాలు పూర్తిగా తగ్గడంతో పంటలు వేసి నష్టపోరాదని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షపాతం అత్యంత తక్కువగా నమోదయ్యింది. దీంతో రిజర్వాయర్లు వెలవెల బోతున్నాయి. జనవరి నాటికి కెఎల్ఐ, బీమా, నెట్టెంపాడు ద్వారా కాల్వల్లోకి నీళ్ల వదిలేవారు. ఈసారి ఇప్పటికే పంపింగ్ మోటార్లు నిలిపేయడంతో కాల్వల్లో నీరు ఆగిపోయింది. ముఖ్యంగా ఎగువ ప్రాంతం నుండి నీరు రావడం లేదు. గతేడాది 14536 ఎకరాలకు సాగునీరు అందింది. ఈసారి నీటి సమస్య తీవ్రం కావడంతో సాగుకు నోచుకునే స్థితి లేదు.కోయిల్‌సాగర్ నుండి నీటిని వదలాలని రెండు రోజుల క్రితం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్‌లు వ్యవసాయ అధికారులను కలిశారు. అయినా... ఇప్పటికీ సాగునీటి విషయంలో ఎటువంటి ఆదేశాలు రాలేదు. జూరాల నీటిని విడదల చేయాలని కోరుతూ.. వనపర్తి జిల్లా రైతాంగం సోమవారం వ్యవసాయ కార్యాలయాన్ని ముట్టడించారు. అయినా.. చలనం లేదు.జూరాల కింద ప్రతి ఏటా ఖరీఫ్‌లో లక్ష ఎకరాలు, రబీలో 50 వేల ఎకరాలు సాగయ్యేది. ఈసారి వరితో పాటు పెసర, మినుములు వంటి పంటలు పంటలను సైతం వేయరాదని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది మొదటి నుండి జిల్లాకు వర్షాబావ పరిస్థితులు నెలకొన్నాయి. ఖరీఫలోనూ సాదారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదయ్యింది. దీంతో మొక్క, మిర్చి, వేరుశనగ వంటి పంటలు ఎండుదశకు చేరుకున్నాయి. ఇదే ప్రభావం రబీసాగుపై పడింది. వర్షాలు లేకపోవడంతో వరిపంటలను సాగు చేయడం లేదు.కోయిల్‌సాగర్, జూరాల పరిధిలో ఆరుతడి పంటలకు సరిపడే నీళ్ల ఉన్నాయని వెంటనే సాగునీరు వదలాలని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆరుతడి పంటలకు సాగునీరు ఇవ్వాలని కోరుతున్నారు. ఎమ్మెల్యేలు చెబుతున్నా... అధికారులు వినడం లేదు. తాగునీటి సమస్య వస్తోందన్న సాకుతో అధికారులు పంటలకు విరామం ప్రకటించడం సరికాదని జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

ఈఏడాది సరైన వర్షాలు లేక రిజర్వాయర్లకు నీరు రాలేదు. అయినా.. జూరాల పరిధిలోని ఆయకట్టుకు ఆరుతడి పంటలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. తాగునీటి సమస్య రాకుండా తగు జాగ్రతలు తీసుకొని పెసర, మొక్కజొన్న, మినుము వంటి ఆరుతడి పంటలు సాగు చేసుకోవడానికి రిజర్వాయర్ల నీటిని వదలాలని కోరుతున్నాం.
డి. బాల్‌రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వనపర్తి



కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడు రద్దుకై ప్రతిఘట ఉద్యమాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయకపోతే ప్రతిఘట ఉద్యమాలు తప్పవని సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కే గోపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవల్లి కురుమూర్తి తెలిపారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మహబూబ్ నగర్ పట్టణ సిఐటియు జనరల్ బాడీ సమావేశం జరిగింది .దీనికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కె గోపాల్ ,జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి లు హాజరై ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలన్నారు.కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడము, అమ్మడము తదితర చర్యలు మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థలను పకడ్బందీగా ప్రభుత్వమే నిర్వహించాడమే కాకుండా నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రభుత్వం చేయూతనివ్వాలని. ప్రభుత్వం పకడ్బందీగా ప్రభుత్వ రంగ సంస్థల ఆదుకోవడంతోపాటు కొత్త రంగాలను కూడా ప్రభుత్వంలోకి తేవాలని డిమాండ్ చేశారు.
బ్యాంకు, ఎల్ఐసి, పోస్టల్ ,టెలికాము బొగ్గ గనులు సిమెంటు ,స్టీల్ తదితర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని. హమాలీలకు సమగ్ర చట్టం రూపొందించాలని. వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇందులో జిల్లా కోశాధికారి బిచంద్రకాంత్ మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఇందులో రాజ్ కుమార్ ,గోసెల ఆంజనేయులు, వరదగాలన్న, వరద లక్ష్మయ్య పడాల వెంకటయ్య ,మహేష్ ,శశి ఖాదర్ ,తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

నవ తెలంగాణ మహబూబ్ నగర్
గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలుపరచాలని, 10 లక్షల ఎక్స్గ్రేషియా, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు .గత టిఆర్ఎస్ ప్రభుత్వ అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలను వల్ల ఆ ప్రభుత్వాన్ని ఓడించారని. గుర్తుచేశారు. ఇందులో జిల్లా నాయకులు కృష్ణయ్య, తిరుపతయ్య, బాలనాగయ్య, వెంకట రాములు, చెన్నయ్య, శేఖర్ రెడ్డి ,జ్యోతి నారాయణ, రామచంద్రయ్య కేశవులు, అంజనేయులు, రాములు గౌడ్, బాల నరసింహులు, రాఘవేందర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



మీ మనసులో స్థానం ఇచ్చినందుకు రుణపడి ఉంటా : ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ మహబూబ్ నగర్
మీ మనసులో స్థానం ఇచ్చినందుకు రుణపడి ఉంటానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బండమీద పల్లి మాజీ కౌన్సిలర్ వెన్న లింగమయ్య యాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. మీరందరూ నా విజయానికి ఎంతగానో కృషి చేశారు అని, మీ శ్రమ ఫలితమే నేటి ఈ గొప్ప విజయం అని ఆయన అన్నారు. మీ అందరి సహకారం తో మహబూబ్ నగర్ ను గొప్పగా తీర్చిదిద్దుకుందాం అని ఆయన అన్నారు. అనంతరం ఎమెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని గజ మాలతో వెన్న లింగమయ్య యాదవ్ మరియు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్ , ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీ మారెపల్లి సురేందర్ రెడ్డి, అమరెందర్ రాజు , రాఘవేంద్ర రాజు, మహేష్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవాల సంబరాలు

- సిపిఐ జాతీయ నేత పల్లా వెంకట్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్ నగర్
పార్లమెంటు సమావేశ హాల్లోకి ప్రవేశించి దాడి జరిగిన సంఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ జాతీయ నేత పల్లా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మహ బూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాల యంలో సిపిఐ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ:- దేశభక్తి గురించి అనునిత్యం మాట్లాడే కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఢిల్లీ నగరంలో అత్యంత కట్టు దిట్టమైన పార్లమెంటు భవనంలోనే సమావేశాలు జరుగు తున్న సమయంలో దాడి జరగడం కేంద్ర ప్రభుత్వ భద్రత వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. పార్లమెంట్ భవనానికి భద్రత లేకపోతే దేశంలో సామాన్య ప్రజలకు భద్రత ఎలా దక్కుతుందని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ సర్కార్ ది నయా దేశభక్తి అని మరోసారి రుజువు అయిందని ఎద్దేవా చేశారు. దేశంలో నిరుద్యోగం ఆకలి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని వాపో యారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను బిజెపి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో గత ప్రభుత్వం హయాంలో తీవ్ర అన్యాయానికి గురైందని కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన పాలమూరు జిల్లాకు ప్రత్యేక వెయ్యి కోట్ల ప్యాకేజీ ప్రకటించి జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వాడ వాడల ఎర్రజెండాల ఆవిష్కరణ సభలు సమా వేశాలు చర్చాగోస్టులు పెద్ద ఎత్తున నిర్వహించి సంబరాలు జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిపరమేశ్వర్ గౌడ్ పి.సురేష్,డి.రాము, సిపిఐ పట్టణ కార్యదర్శి బిఆర్.విల్సన్, బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు ప్రకాష్ చారి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బంగ్లా ఎస్సీ కళాశాల హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ -మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ పట్టణ కేంద్రం కలెక్టర్ బంగ్లా దగ్గర ఉన్న ఎస్సీ కళాశాల హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసు కోవా లని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి ప్రశాంత్ అన్నారు. మంగళ వారం డీడీ పాండు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఇన్చార్జి డిడి పాండు కి వినతి పత్రం అంది ంచారు. వారు మాట్లా డుతూ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతిరోజు అన్నంలో వెంట్రుకలు, పురుగులు వస్తున్నాయని ఎన్నిసార్లు వార్డెన్ కి చెప్పినా సరిగ్గా పట్టించుకోవడంలేదని విద్యార్థులు అంటున్నారు. నిన్న రాత్రి కూడా అన్నంలో వెంట్రుకలు మరియు పురుగులు వచ్చాయని విద్యార్థులు తినకుండా ఉన్నారని అన్నారు. చాలామంది విద్యార్థులు హాస్టల్లో అన్నం తినాలంటే భయపడు తున్నారు. తక్షణమే వార్డెన్ పై చర్యలు తీసుకోకపోతే విద్యార్థులతో ర్యాలీగా వచ్చి కలెక్టర్ ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, దాస్తప్ప ,రాము, పాల్గొన్నారు.

ప్రవేట్ డిగ్రీ పీజీ కళాశాల అధ్యక్షుడిగా జహీర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మహబూబ్ ఉమ్మడి జిల్లా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యజ మానుల సంఘం అధ్యక్షులుగా జహీర్ అత్తర్ ఎన్నుకున్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాలలో ఉమ్మడి జిల్లా కళాశాల యజ మానుల సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌వి పి ప్రకాష్, పాలమూరు విశ్వ విద్యా లయం పాలకమండలి సభ్యులు పని ప్రసాద్ హాజరయ్యారు.ప్రైవేటు కళాశాలల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేదుకు కొత్తగా ఎన్నుకోబడ్డ సంఘం నాయకులు కృషి చేయాలని వారు సూచించారు. జిల్లాకార్యదర్శిగా జయరామయ్య, కోశాధికారిగా రజనీకాంత్, గౌరవా ధ్యక్ష లుగా పని ప్రసాదును ఎన్నుకున్నారు.అనంతరం పాలమూరు విశ్వ విద్యాలయంవైస్‌ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్‌ను కలసి సమస్యలపై చర్చించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవతెలంగాణ- హన్వాడ
మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై వికాసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమం శ్యాంసుందర్ మంగళవారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు పొగ నుండి విముక్తి కలిగించేందుకు రాష్ట్రంలో 11 లక్షల 52 ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రెండు లక్షల 33 వేల పైగా ఇండ్ల నిర్మాణం తాగునీటి సదుపాయం కోసం 54 లక్షల నల్ల కనెక్షన్లు పీఎం జనాదన్ యోజన కింద ప్రజలకు ఆర్థిక సార్వజనీనత కల్పన లక్ష్యంగా ఒక కోటి 13 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాలు ప్రారంభం చేశారని తెలిపారు. పీఎం సురక్ష బీమా యోజన కింద ప్రమాద బీమా రక్షణ కల్పన దిశగా ఒక కోటి 35 లక్షల పాలసీల నమోదు పీఎం జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద ఏడాది పాటు జీవిత బీమా రక్షణ 60 లక్షలు పాలసీలు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా తెలియజేసేందుకే ప్రతి గ్రామంలో మొబైల్ టీవీ ద్వారా తెలియజేస్తున్నట్లు శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వసంత శ్రీనివాస్ సూపర్వైజర్లు శ్రీనివాసులు కృష్ణారెడ్డి ఎం ఎల్ హెచ్ పి శివ నాగరాణి ఎస్బిహెచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఏఈఓ రమేష్ విజయలక్ష్మి ఆరోగ్య మిత్ర సాయిలు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు రామ్మోహన్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ

వనపర్తి : స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో GD-CRPF, CISF, BSF SSB తదితర విభాగాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రాంకీ ఫౌండేషన్ పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఉచితంగా అందిస్తుందని రామ్కీ ప్రెసిడెంటు రామిరెడ్డి పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సాయుధ బలగాల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య 25000 కానిస్టేబుల్ ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 10 వ తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 23 ఏళ్ల లోపు గల ఓసి అభ్యర్థులు, 26 ఏళ్ల లోపు ఓబిసి, 28 ఏళ్ల లోపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు శిక్షణ పొందేందుకు అర్హులు రాంకీ ఫౌండేషన్ పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్లు సంయుక్తంగా నిర్వహించనున్న ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 120 మంది అభ్యర్థులకు తెలంగాణలో వనపర్తి మరికల్ (నారాయణపేట) హైదరాబాద్ , ఆంధ్రప్రదేశ్ లో గుంటూరు జిల్లాలోని తుళ్లూరు మండలంలోని పెద్ద పరిమి గ్రామంలో పరీక్ష కేంద్రాలలో ఈ నెల 23 వ తేదీన అర్హత పరీక్ష నిర్వహించి 24 న ఫలితాలు ప్రకటిస్తారని పేర్కొన్నారు. 25 తేదీన సెలెక్ట్ అయిన అభ్యర్థులు తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలోని ములుగు మండల్ వంటిమామిడి ,ఆంధ్రప్రదేశ్ లోని పెద్ద పరిమి లలో రిపోర్ట్ చేయాలని సూచించారు. అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణతో పాటు, వసతి భోజనం స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం పురావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఫేస్బుక్ పేజీలోనే లింకు ద్వారా స్టేషన్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కు డిసెంబర్ 21 లోపు పూర్తి చేసుకోవాలని తెలిపారు. మిగితా సమాచారం కోసం www. paravastu.org% ýñ<' %paravastu creative foundation face book page సంప్రదించాలని, ఎవరికైనా సందేహాలు ఉంటే సెల్.948005116,9791973794 సంప్రదించాలని కోరారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

- జిల్లా ఉద్యాన శాఖ అధికారి కే, సురేష్



వీపనగండ్ల : మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి కే ,సురేష్ అన్నారు . మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో పానగల్లు ,వీపనగండ్ల, చిన్నం బాయి మండల గ్రామాలలో మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులకు ఏటీజీసీ బయోటిక్ ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ ఆధ్వ ర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి జిల్లా సురేష్ మాట్లాడుతూ మామిడిలో నీటి యాజమాన్య ,ఎరువుల యాజమాన్య పద్ధతులపై వివరించారు. తేనె మంచు, నల్ల తామర పురుగు, నివారణకు రైతులు అందరూ సామూహికంగా సస్య రక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వీటి నివారణకు అధికారులు సూచించిన పిచికారి మందులు వాడాలని వివరించారు. అదేవిధంగా పండు, ఈగ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఏటిజిసి కంపెనీ ప్రతినిధి శశిధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి కృష్ణయ్య, కల్వరాల గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి గ్రామాల చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాపై బీఎల్ఓల సమావేశం



వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఓటర్ జాబితాపై బీఎల్ వో లకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వీపనగండ్ల, చిన్నంబాయి, పానగల్ మండల డిప్యూటీ తహసీల్దార్లు లక్ష్మీకాంత్, శ్రీనివాస్, చక్రపాణి మాట్లాడుతూ 2024 జనవరి ఒకటి వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో పేర్లు తప్పుల తడకగా ఉండకుండా సరిచేయాలని, చేర్పులు, తొలగింపులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, కురుమూర్తి , సూపర్వైజర్ కృష్ణ , బీ ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలోని నాగవరం తండాకు చెందిన సభావాత్ రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సభావాత్ మృతదేహానికి కాంగ్రెస్ నాయకులు వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్స్ సుమిత్ర యాదగిరి, బీ వెంకటేశ్వర్లు రవియదవ్ ,అ సెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డీ వెంకటేష్ , ఓ బీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ రాజు నాయక్, లతీఫ్, అస్లాం, అజిల్ అస్లాం ,పటేల్ సభావాత్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలో వాల్మీకి దేవాలయం పక్కన గల లచ్చిరెడ్డి కి సంబంధించిన గడ్డివాము దగ్ధమైంది. సోమవారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వారు గమనించి వెంబడే పట్టణంలోని ఫైర్స్టేషన్ కి సమాచారం అందించారు. దీంతో హుటాహుటీనా ఫైర్ ఇంజన్ సిబ్బంది ఆ ప్రదేశానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఐదువేల లీటర్లు గల నీటి ఒక ట్యాంకర్ అయిపోవడంతో తిరిగి రెండో ట్యాంకర్తో నీరు తెచ్చి మంటలను అదుపు చేశారు. రెండు గడ్డివాములు ఉండగా ఒక గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో దాదాపు రూ.50 వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది వెంకటేశ్వర్లు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పత్తి దగ్ధం

- దాదాపు రూ. 5 లక్షలు నష్టం

ఉండవల్లి : మానవపాడు మండల కేంద్రంలోని రైతు పింజరి రహిమాన్ 10 ఎకరాలు వేసిన పత్తి పొలంలో నిల్వ ఉంచుకున్న పత్తి విద్యుదాఘాతంతో దగ్ధమైనట్లు స్థానికులు పేర్కొన్నారు. మంగళవారం. సాయంత్రం సమయంలో విద్యుదాఘాతంతో దాదాపు 40 కింటాళ్ల పత్తి దగ్ధమైనట్లు పేర్కొన్నారు. గిట్టుబాటు ధర కోసం నిరీక్షిస్తున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకున్నదని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దాదాపు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు. తమను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని స్థానికులు కోరారు.

నిమోనియా వ్యాధి నిర్మూలనకు కృషి

- మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ

వీపనగండ్ల : గ్రామాలలో నిమోనియా వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఆయా గ్రామాలలో నిమోనియా వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులు పంపిణీ చేయాలని తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని మండల ప్రాథమిక వైద్య కేంద్రానికి తరలించాలని, గ్రామాలలో నిమోనియా వాధిగ్రస్తులని పకడ్బందీగా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రాజశేఖర్, సూపర్వైజర్లు , వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుకు కృషి

- టీపీసీసీ అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్

ఆత్మకూరు : ప్రభుత్వ పథకాల అమలుకు కృషి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ అన్నారు. అమరచింత పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి , రాష్ట్ర గౌడ్ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు చెప్పడం జరిగిందని, వాటిని అమలు చేయడంలో కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా ప్రతి గ్రామంలో నుంచి పథకాలపై ప్రజలకు వివరిస్తూ తెలియజేయాలని, గ్రామ సభలలో ఏర్పాటుచేసి వాటి ద్వారా లబ్ధిదారులు గుర్తించే కార్యక్రమం కొనసాగుతోందని, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. అదేవిధంగా పక్కనున్నటువంటి కృష్ణా నదిపై నీటిని విడుదలపై సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని, అయితే నీటి కాలువలు సక్రమంగా లేవనందువలన వాటిని సరిచేసి నీటిని విడుదలకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ల రివ్యూ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పథకాల అమలుపై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ 24 గంటలు కచ్చితంగా ఇవ్వవలసిందిగా కోరారు. అధికారులు నిర్లక్ష్య వహిస్తే ప్రజలు నిలదీయాలని అన్నారు. అధికారులు కూడా ఇదివరకు చేసింది చలామణిగా ఉంటే కుదరదని అధికారులు మారాలని సూచించారు. కొందరు రాష్ట్రంలో నాయకులు ఏమైనవి గ్యారంటీలు అని అంటున్నారని ,అయితే వచ్చిన రెండు రోజులకే రెండు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, త్వరలోనే అన్ని గ్యారెంటీలకు అమలుకు కృషి చేస్తామన్నారు. ఆ విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో కాంగ్రెస్ కార్యకర్తలంతా పార్టీ కోసం సమిష్టి కృషితో కృషి చేయాలని సూచించారు. వర్గ విభేదాలు వ్యక్తిగత విపదాలు విస్మరించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయుబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రేడ్డి ,మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రకాష్, కిసాన్ సెల్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, అశోక్ గౌడ్ , తోఫిక్, అయుబ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విశ్వజన కళామండలి జాతీయ ఉపాధ్యక్షుడిగా బొల్లి ఆదామ్ రాజ్

నవతెలంగాణ - వనపర్తి

హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 45 సంవత్సరాల విశ్వజన కళా మండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ మాస్టర్ జి ఆధ్వర్యంలో నూతన కమిటీ పునర్నిర్మాణంలో లో జాతీయ ఉపాధ్యక్షునిగా వనపర్తి జిల్లా' పానుగల్ గ్రామానికి చెందిన, బొల్లి ఆదామ్ రాజ్ ను. విశ్వజన కళామండలి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు: డాక్టర్ జి మాస్టర్ జి, టి వై ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్వజన కళామండలి జాతీయ సలహా మండలి అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాదులు టి రాజు లను నియమించార తె లిపారు. అలాగే వీరి ఆధ్వర్యంలో "జాతీయ అధ్యక్షులు: డాక్టర్ జి మాస్టర్ జి, జాతీయ ఉపాధ్యక్షులుగా జి శాంత కుమారి, బొల్లి ఆదామ్ రాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి కో లపురం నర్సింగరావు, సంయుక్త కార్యదర్శి దరిగా శ్రీను, కోశాధికారి, గంగాధరి సలాంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫాహీమ్ సర్కారు, జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు కందుల ఝాన్సీ (జడ్చర్ల) అలాగే రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు అందే భాస్కర్, ఉపాధ్యక్షులు పి జంగయ్య అలియాస్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి: జాజుల కుమార్, సంయుక్త కార్యదర్శులు: పోతురాజు నరసింహారాజు. బి మహేష్ మహిళా విభాగం అధ్యక్షురాలు:, కంది నిర్మల, జి హెచ్ ఎం సి అధ్యక్షులు: కే నర్సింగరావు, యూత్ విభాగం అధ్యక్షులు: జి అభినయ్, జి సత్యనారాయణ,విద్యార్థి విభాగం అధ్యక్షులు: బండేలా వేణు, లను నియమించడం జరిగింది, విశ్వజన కళా మండలి సామాజిక విభాగానికి: మంద స్వామి, రాజకీయ విభాగానికి: శ్రీనివాస్ బహదూర్, అమృత్ కుమార్, సాంస్కృతిక విభాగానికి: సురభి శారద, తాత్విక విభాగానికి: హరినాథ్ బోధి, లను నియమించడం జరిగింది, విశ్వజన కళా మండలి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో పనిచేస్తున్న కళాకారుల తో పాటు ఇతర రంగాలలో అంటే సామాజిక ఆర్థిక తాత్విక సాంస్కృతిక విభాగాలలో రెండు తెలుగు రాష్ట్రాల కళాకారుల శక్తివంతమైన వ్యక్తులుగా తయారు చేసేందుకు ఈ విశ్వజన కళామండలి కృషి చేస్తున్నది ఈ విశ్వజన కళామండలిలో చేరెందుకు ఆసక్తి ఉన్నవారు రండి కలిసి పని చేద్దాం ఈ సమాజంలో శక్తివంతమైన వ్యక్తులుగా నిలబడదాం.





అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలి : ఎస్పీ



ఊట్కూర్ : హనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలు కోరారు. మక్తల్ పరిధిలో దొంగ తనాలు పెరుగుతున్నందున పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరిగిందన్నారు . గ్రామాలలో, పట్టణ కేంద్రంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్లకి డయల్ 100 లేదా 24l7 పోలీసు కంట్రోల్ రూమ్ 87126703998, లేదా సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు . పోలీస్ స్టేషన్ల పరిధిలో పూర్తిస్థాయి పెట్రోలింగ్ పెంచడం జరిగిందని పెట్రో కార్ పెట్రోలింగ్, బ్లూ కోట్స్ పెట్రోలింగ్, అలాగే మఫ్టీలో పోలీసులను టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దొంగతనాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే పాత నేరస్తుల పై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఎవరైనా గ్రామాలలో ఎక్కువ రోజులు ఇండ్లకు తాళం వేసి టూర్లు లేదా బంధువుల ఊర్లకు వెళితే సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని, ఆయ ఏరియాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు చేయడానికి భయపడతారని, అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పోచమ్మగుడి వద్ద బోరు డ్రిల్లింగ్

- తీరిన నీటి ఎద్దడి..
- హర్షం వ్యక్తం చేసిన పోచమ్మ కాలనీవాసులు



మదనాపురం : మదనాపురం పట్టణ కేంద్రంలోని పోచమ్మ గుడి సమీపంలోని కాలనీవాసులకు గత సంవత్సరం నుంచి నీటి కొరత ఏర్పడుతుందని, వారి నీటి సమస్యను తీర్చడం కోసమే మంగళవారం బోరు డ్రిల్లింగ్ చేయించడం జరిగిందని సర్పంచ్ రామ్నారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలందరి అభివృద్ధి కోసం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నాదని పేర్కొన్నారు. కాలనీ ప్రజల కోసం స్వంతంగా రూ.35,000వేల రూపాయలతో వేయించిన బోరు ద్వారా తొంబై పీట్ల లోతులో ఇంచున్నర నీరు పారినట్లు సూచించారు. నీటి సౌకర్యాన్ని కల్పించిన సర్పంచ్ రామ్ నారాయణ కృషిని అభినందిస్తూ కాలనీలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,నాయకులు కారెడ్డి రవీందర్ రెడ్డి, కరుణాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వికాసత్ సంకల్పయాత్ర

ఆత్మకూరు : వికాసిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం కతేపల్లి, తుంపల్లి గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలపై ప్రజలకు వివరించడం జరిగింది. అందులో భాగంగా ప్రజలచే మన దేశాన్ని కాపాడే వారిని గౌరవిస్తామని ,ఏకత్వాన్ని పెంపొందిస్తామని, ప్రతిజ్ఞ చేయించారు. పంటలకు మందులు పిచికారి చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారులు ,ఆరోగ్య సిబ్బంది , కతే పల్లి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ,తూపల్లి సర్పంచ్ ఆయా గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



మార్చిలోపు వైద్యకళాశాల పనులు పూర్తిచేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేటటౌన్ : వైద్య కళాశాల నిర్మాణం పనులు మార్చిలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను, ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం అప్పంపల్లి దగ్గర నిర్మిస్తున్న మెడికల్ ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మార్చి 2024 లోపు పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులను,ఇంజినీర్లను ఆదేశించారు. అవసరమైతే ఇంకా ఎక్కువమంది లేబర్ ను తీసుకుని పనులు పూర్తి చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందజేయాలి ..

రైస్ మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందజేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైస్ మిల్ యజమానులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా వీడియో కాన్ఫరెన్స్ ఛాంబర్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్తో కలిసి రైస్ మిల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం ఆదేశించిన ప్రకారంగా రైస్ మిల్లర్లు నడుచుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి అందించే సీఎంఆర్ బియ్యం సకాలంలో అందజేయాలన్నారు. లేని యెడల కఠిన చర్యలు ఉంటాయి అన్నారు.ఈ సమావేశంలో డీఎస్ఓ డీఎం రైస్ మిల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలి : తెల్లరాళ్లపల్లి తండా సర్పంచ్

పానగల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని , గ్రామపంచాయతీలు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని తెల్ల రాళ్లపల్లి తండా సర్పంచ్ శాంతమ్మ కోరారు. మంగళవారం పాన్గల్ మండలం తెల్లరాళ్లపల్లి తండాలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడారు. గ్రామాన్ని కావలసిన డ్రైనేజ్ ,సీసీరోడ్లు ఆశ్రమ పాఠశాల , అంగన్వాడీ సెంటర్లు , భవనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకున్న విద్యుత్ , తాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఏర్పడడంతో నీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు . భగీరథ నిర్మించిన వాటర్ ట్యాంక్ త్రీఫేస్ విద్యుత్ సరఫరా కాకపోవడంతో వాటర్ ట్యాంకులు నీటి నేటికీ విడుదల చేయకపోవడంతో తండాలో నీటి సమస్య తీవ్రమైందన్నారు. చాలా కాలనీలో మంచినీటి సమస్య ఉందని పేర్కొన్నారు గ్రామాల్లో గ్రామపంచాయతీ కింద మంజూరైన గ్రామపంచాయతీ భవనాన్ని 20 లక్షలతో నిర్మించడం జరిగిందని సంబంధించిన బిల్లు నేటి కూడా రాలేదని వారు పేర్కొన్నారు పంచాయతీ నిర్మాణానికి వచ్చిన రూ.20 లక్షలు అప్పు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ చేసిన అభివృద్ధి పనులు సీసీ రోడ్లు మిగతా కార్యక్రమంలో నేటికీ గ్రామపంచాయతీకి రాకపోవడంతో గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీలో చేసిన పనులకు గ్రామంలో అభివృద్ధి విషయంలో

చేసిన సీసీరోడ్ పనులకు నిధులు మంజూరు చేయాలని, ఉపాధి హామీ పనులు పనిచేయడానికి పనులను గుర్తిం చడం జరిగిందని పేర్కొన్నారు .గ్రామాల్లో నెలకొన్న విద్య విద్య మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుజ్జమ్మ గ్రామ కార్యదర్శి నర్మదా ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ సునీత, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలా నాయక్, ఉపాధ్యాయుడు బిచ్చ నాయక్ . ఏఎస్ఎం సరళ , ఆశ కార్యకర్తలు రమణమ్మ , చంద్రమ్మ , అంగన్వాడీ టీచర్ చిట్టెమ్మ పద్మ మహిళా సమైక్య అధ్యక్షురాలు చిట్టెమ్మఫీల్డ్ అసిస్టెంట్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఆదాయం వచ్చే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ- అచ్చంపేట

మున్సిపాలిటీలో ఆదాయ వచ్చే పనులను ప్రాధాన్యత ఇవ్వాలని, వనరులను సృష్టించుకోవాలని, 100 శాతం హౌస్ టాక్స్ వసూలు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయానీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చైర్మన్ నరసింహ గౌడ్, కమిషనర్ శ్రీహరి రాజులు స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. భవనాలు భువన యాప్ నమోదు చేస్తున్నారా..... ఆదాయం వచ్చే పనుల ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడితే వెంటనే పనులు నిలుపుదల చేయాలని ఆదేశించారు. జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రంగాల కార్మికులు సిబ్బంది విధులను నిర్లక్ష్యం చేయకుండా సమయపాలన పాటించాలని సూచించారు. వార్డుల వారీగా ప్రతిరోజు పర్యటించాలని, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కౌన్సిలర్లు గౌరీ శంకర్ , అంతటి శివ, రమేష్ లు ఉన్నారు.

బిజినేపల్లిలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ- బిజినేపల్లి



మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ గ్రౌండ్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం నిర్వహించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణ పేట, జోగులాంబగద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్- మహబూబ్ నగర్ జిల్లాల నుంచి రెండు జట్ల చొప్పున బాలుర, బాలికల 10 జట్లు పోటీ పడ్డాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది చొప్పున ఎంపిక చేసి ఉమ్మడి జిల్లా బాలుర, బాలిక జట్లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో పోటీ పడేందుకు ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పీఈటీలు రమేష్, నిరంజన్ యాదవ్, వెంకటయ్యలు పాల్గొన్నారు.

కబడి పోటీల్లో కొల్లాపూర్ గురుకుల విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ- కొల్లాపూర్



తెలంగాణ సాంఘిక సంక్షేమ కొల్లాపూరు గురుకుల పాఠశాల కు చెందిన యస్ సింధు 9వ తరగతి విద్యార్థినిని ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లిలో జరిగినట్టు వంటి 67వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 కబడ్డీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఈ నెల 21 నుండి 23 వరకు హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ జోష్ణ ,పీటి భారతి ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు అభినందించారు

వరి సాగులో రైతులు మేలుకువలు పాటించాలి



నవతెలంగాణ- తాడూర్

వరి సాగులో రైతులు మేలుకువకు పాటించాలని వ్యవసాయ అధికారి సాయి రమేష్ అన్నారు తాడూరు మండల పరిధిలోని తాడూరు అల్లాపూర్ ఇంద్రకల్ రైతు వేదికలో డ్రమ్స్ సీడర్ టెక్నాలజీ వరి సాగు విధానంలో మెలకువలు మరియు విధానాలు సమావేశం ద్వారా రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశం ద్వారా రైతులకు ఈ పద్ధతిలో వరి సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు తర్వాత అవలంబించే విధానాలు గురించి వివరించడం జరిగింది. ఆసక్తి గల రైతులు చర్ల ఇటికాల గ్రామపంచాయతీలో లేదా అల్లాపూర్ గ్రామపంచాయతీలో డ్రమ్స్ లీడర్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి కావున ఆసక్తిగల రైతులు 250 ఒక రోజుకు రెంటల్ పద్ధతిలో తీసుకొని ఉపయోగించుకోగలరు రైతులకు తెలిపారు సమావేశంలో శివప్రసాద్ రైతులు పాల్గొన్నారు

చెక్కు అందజేత..

నవ తెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రధాన ఉపాధ్యా యుడు బిచ్చారావు ఎస్ బి ఐ (,ఎస్ జి ఎస్ పి) స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజ్ ప్రమాద బీమా ను చేసుకున్నాడు. నామిని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జోగులాంబ రీజనల్ మేనే జర్ వెంకట రమణ మాట్లాడుతూ మంగళవారం ఎస్బిఐ నాగర్ కర్నూల్ మెయిన్ బ్రాంచ్ లో జరిగిన ఒక కార్యక్రమంలో బాధితులకు ఈ చెక్కు అందజేశామన్నారు. అదేవిధంగా స్టేట్ గవర్నమెంట్ శాలరీ ప్యాకేజీ ఎస్ జి ఎస్ పి ఖాతా క్రిందకు మారితే ఖాతా దారులకు లభించే ప్రయోజనాలు ఇలా ఉన్నాయన్నారు. జీరో బ్యాలెన్స్ పొదుపు ఖాతా, ఏటీఎం నుంచి నగదు ఎన్ని పర్యాయాలైన చార్జీలు లేకుండా డ్రా చేసుకోవచ్చు. ప్రమాద బీమా 20 లక్షల వరకు వర్తిస్తుంది.పదివేల నుండి 20వేల జీతం వచ్చేవారు సిల్వర్ ప్యాకేజీ కింద లక్ష రూపాయలు ప్రమాద బీమా పొందవచ్చు.25 వేల నుండి 50 వేల జీతం పొందే వారు గోల్డ్ స్కీం కింద 5 లక్షలు.,50 వేల నుండి లక్ష రూపాయల జీతం పొందే వారు డైమండ్ స్కీం కింద 15 లక్షలు,ఒక లక్ష పైన జీతం పొందేవారు ప్లాటినం స్కీం కింద 20 లక్షలు పొందవచ్చు.ప్రమాద బీమా పొందాలనుకునేవారు ప్రమాదం జరిగి రెండు నెలల లోపు బ్రాంచ్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ నిర్వాహక అధికారి కే గురు ప్రసాద్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగుల దినోత్సవం నిర్వహించరా?

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో వికలాంగుల శాఖ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. అన్ని జిల్లాల్లో అంతర్జాతీయ వికలాంగుల మాసం సందర్భంగా అవార్డుల దరఖాస్తు కోసం ప్రకటనలు జారీ చేయడం, క్రీడా పోటీలు నిర్వహించటం, వికలాంగులతో సమావేశాలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపడుతుండగా నాగర్ కర్నూలు జిల్లాలో మాత్రం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. వికలాంగుల సంక్షేమ శాఖ ఉన్నట్లు లేనట్లా అని సందేహం కలుగుతుంది. అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టం అవుతున్నది. వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు కూడా జరగటం లేదు. వికలాంగులు అనేక సమస్యలతో సతమతం అవుతున్న అధికారులు పట్టించుకోవటం లేదు. వెంటనే వికలాంగుల శాఖ మొద్దు నిద్ర విడాలి లేకపోతే ఉద్యమం చేపడతాం. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించడానికి జిల్లా వికలాంగుల శాఖ ఎందుకు ముందుకు రావడం లేదో స్పష్టం చేయాలి. ఉమ్మడి జిల్లాలో ఒక నాగర్ కర్నూలు జిల్లాలో మాత్రమే అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం జరపడం లేదు.

నవతెలంగాణ

నమ్మకమైన తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్ 3

బుధవారం | డిసెంబర్ 20. 2023 | www.navatelangana.com

ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు సన్మానం



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు గారి గెలుపులో ప్రధానపాత్ర పోషించిన పెద్దకొత్తపల్లి మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌ను చెన్నపురావుపల్లి గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు ఎంపీపీ ఆఫీస్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మనోజ్, సురేష్,మల్లేష్, శంకర్ పాల్గొన్నారు .

భయబ్రాంతులతో బడి పిల్లలు

- మద్యం దుకాణం ఎంఎన్‌జి పేరుతో నూతనంగా ప్రారంభం
- మందుబాబులు వీరంగం
- పాఠశాల ప్రధాన గేటు ముందే మద్యం సీసాలు
- పట్టించుకొని పాలకులు





నవతెలంగాణ - ఉప్పునుంతలు

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన మద్యం దుకాణం ఎంఎన్‌జి పేరుతో నూతనంగా ప్రారంభించారు. పాఠశాల బాల బాలికలు చదువును అభ్యసి ంచేందుకు పాఠశాలకు నిత్యం ఉదయం



సాయంత్రం వేళలో వెళ్లనున్న ఒకే ఒక్క రహదారిలోనే వెళ్ళవలసి ఉంటుంది. సాయంత్రం స్కూలు ముగించుకొని ఇంటికి వెళ్లాలంటే పక్కనే ఉన్న వైన్స్ నిర్వహణ ఉన్నందువలన మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. బడి పిల్లలు ఆడపిల్లలకు స్కూలుకు రావాలంటనే నాన్న ఇబ్బందులు ఎదుర్కొని భయబ్రాంతులకు గురవుతున్నారు. ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు ఇప్పటికైనా మానవత్వంతో స్పందించి విచారకరమైన సంఘటనలు జరగకముందే చొరవ తీసుకుని వేరే ప్రాంతానికి వైన్స్ ను తరలించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విన్నవించుకుంటున్నారు. మండల కేంద్రంలో శివారుణ ఉన్న పాఠశాల, వైన్స్ నిర్వహణతో బడి పిల్లలను కాపాడుకోవడానికి పాఠశాల సిబ్బందికి ఇప్పుడు ఒక సమస్యగా మారింది. ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించని యెడల రానున్న రోజులలో ఆందోళనలు చేపడుతామని విద్యార్థి సంఘాలు డిమాండ్ వ్యక్తం చేశారు.

మద్యం దుకాణాల పైన ఉన్న ప్రోత్సాహం, ప్రభుత్వ బడి పిల్లలపై భద్రత పట్టింపు లేదా, సరస్వతి నిలయంగా ఉన్న బడులు, మద్యం సెట్టింగులకు నిలయంగా మారుతున్న హైస్కూల్ పరిసరాలు, స్కూల్ దగ్గరలో వైన్స్ నిర్వహణ కొనసాగితే జరగరాని సంఘటనలు జరగవచ్చేమో... ఆందోళనలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యాశాఖ అధికారులకు వినతి అందజేశారు. అయిన అధికారులు పట్టించు కొవడంలేదని తెలిపారు.

వైన్స్ ఏర్పాటుతో సమస్యలు

ఎక్సైజ్ శాఖ అధికారులతో వైన్స్ ఏర్పాటు నిర్వహణ పట్ల తలెత్తే సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించాం.

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు

మద్యం సీసాలు దర్శనం

పాఠశాల ప్రధాన గేటు ముందే తాగి పడేసిన మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి.కాళీ సీసాలను చూశాను. వేంటనే ఇక్కడి నుంచి తోలగించాలి

అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ అధికారి
సుధాకర్, సీఐ జనార్ధన్, ఎస్సై బాలవర్ధన్

పేదలకు ప్రభుత్వ భూమిని పంచాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



నాగర్ కర్నూలు జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో సర్వే నెంబరు 22, 27లో ఉన్న14 ఎకరాల 36 గంటల భూమిని ఇళ్ల స్థలాలు లేనటువంటి పేదప్రజలకు తక్షణమే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో స్థానిక వెంకటేశ్వర టెంపుల్ ఆవరణంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి కురుమయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధం పర్వతాలు మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ స్థలంలో గుడిసెలు వేసుకొని ప్రజలందరూ పోరాటం చేశారన్నారు.వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరికి సంబంధించినటువంటి భూమిని ప్రభుత్వం స్పందించి వీరికి ప్లాట్లుగా వేసి ఇండ్ల స్థలాలు లేనటువంటి వారికి తక్షణమే పంపిణీ చేయాలన్నారు. ఇళ్ల స్థలాలు పంపిణీ చేయని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి ఈశ్వర్, శివవర్మ ,దశరథం, మండల నాయకులు హనుమంతు ,ఎల్లగౌడ్ చిట్టెమ్మ, లక్ష్మయ్య, శ్రీనివాసులు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె .సుధాకర్ లాల్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సీజన్ వ్యాధులు మరియు కోవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉందని అందుకోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ డాక్టర్ కు, వైద్య సిబ్బందికి వైద్య సిబ్బందికిసూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్ అకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో నమోదవుతున్న ప్రసవాలను పరిశీలించారు, అనంతరం రోగులకు అందుతున్న సేవల ను పరిశీలించిన, డాక్టర్, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సంధ్బంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ కోవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు తమ పరిధిలో నీ ప్రజలకు కోవిడ్ పైన అవగహన కల్పించాలని, సిజినల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిదిలోని వైద్యులు, వైద్య ఉద్యోగులు సమయ పాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలను పరిశీలించారు, ప్రతి గర్భిణీకి ప్రసవప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ దవాఖానలలో వంద శాతం కాన్పులు చేయలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ప్రజానీకం బ్రహ్మారథం

- కూలీలతో మాటమంతి కలిపిన ఎమ్మెల్యే
- అంబేద్కర్ కు ఘన నివాళులు.
- ఆలయాల్లో పూజలు.. దర్గాలో ప్రార్థనలు



నవతెలంగాణ - ఊరుకొండ

జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి విజయ్ సారిస్తే రేవెల్లి గ్రామం నుండి గోల్కొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తానని మొక్కుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత అయూబ్ పాషా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పాదయాత్రలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ నేతలతో కలిసి పాదయాత్రలో పాలు పంచుకున్నారు. రేవల్లి మీదుగా తిమ్మనపల్లి, ముచ్చర్లపల్లి, ఊరుకొండ, ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గ మధ్యలో వ్యవసాయ పొలంలో కూలి పనులు చేస్తున్న కూలీలతో కలిసి మాటామంతి కలిపారు. ఆయా గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ రెడ్డి రాకతో ఆయా గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటి సారి ఊర్కొండ మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారికి భారీ గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. జగినాలపల్లి గ్రామంలో తలసాని



కృష్ణారెడ్డి మహేష్ లు ఎమ్మెల్యే గెలిస్తే 101 కొబ్బరి కాయ కొడతామని మొక్కుకోవడంతో మొక్కును ఎమ్మెల్యే సమక్షంలో తీర్చుకున్నారు. ఇప్ప పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఊర్కొండ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు నిఖిల్ రెడ్డి, పర్వత్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వీరస్వామి, రమేష్ నాయక్, మల్లేష్, గోపీనాయక్, సమ్మి, అషు, మనోహర్ రెడ్డి, ఆరిఫ్, సంతోష్ రెడ్డి, జగదీష్, రాజు, తిరుపతయ్య, శివకుమార్, శ్రీనివాస్ గౌడ్, రాంగోపాల్ రెడ్డి, శంకర్, వెంకటయ్య, యాదయ్య ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలో వంగ రాజశేఖర్ గౌడ్

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

సమాజంలో ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరుడు వంగ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ రోజు కొల్లాపూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో చౌటబెట్ల గ్రామానికి చెందిన పొడెళ్ల సురేష్ స్వామి ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో వంగ రాజశేఖర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ స్వామివారి చల్లని ఆశీస్సులు మంత్రి జూపల్లి కృష్ణారావు పై అదేవిధంగా ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాల వేసుకోవడం, స్వామి పూజ చేయడం ప్రతీ ఒక్కరి లో భక్తిభావాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,ఒ,యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో చేరండి కల నెరవేర్చుకోండి

తిమ్మాజిపేట : విద్యార్థులు చదువు కునేందుకు గురుకులాల్లో చేరి బాగా చదివి తమ కలలను నెరవేర్చుకోవాలని స్వేరో జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు గిద్ద విజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గిరిజన కార్యదర్శి నవీన్ నికోలర్స్ విడుదల చేసిన ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ స్పెషల్ కాలేజెస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సులో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఐదవ తరగతి దరఖాస్తు తేదీ18.12.2023 నుండి 6.01.2024 వరకు 100 రూపాయల రుసుముతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్ దరఖాస్తు 15.12. 2023 నుంచి 15.01.2024 వరకు చివరి తేదీ 200 రుసుముతో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సమాజ మార్పు కోసం స్వేరో నెట్వర్క్ స్వచ్ఛంద సంస్థ అక్షరం ఆర్థికం ఆరోగ్యం వీటిపై పనిచేస్తూ విద్యార్థులకు అనుక్షణం సమాచారాన్ని చేరవేస్తూ బంగారు భవిష్యత్తు కోసం గురుకులాల్లో ఐఐటి, ఎన్ఐటి నీటు, జేఈఈ మెయిన్స్ కోచింగ్ లతో కూడిన కాలేజీలు ఉన్నాయి. ఈ గొప్ప అవకాశాన్ని మీ పిల్లల భవిష్యత్తు గా మలుచుకొని డాక్టర్లుగా ఇంజనీర్లుగా కలెక్టర్లుగా తీర్చిదిద్దే గొప్ప అవకాశం గురుకులాలు పాఠశాలలు కాలేజీలు తప్ప మరొకటి లేవని అన్నారు.

టైగర్ ప్రొటెక్షన్ బేస్ క్యాంప్ వాచర్లకు జీవిత బీమా పాలసీ సర్టిఫికెట్లు అందజేత



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అటవీ తల్లి ఒడిలో అంకితభావంతో సేవలను అందిస్తున్న బేస్ క్యాంప్ వాచర్లకు 10 లక్షల రూపాయల జీవిత బీమా పాలసీ సర్టిఫికెట్లు అందజేశామని డిఆర్ఓ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ సర్కిల్ శ్రీమతి క్షితిజ, నాగర్ కర్నూల్ జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి, అమ్రాబాద్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి విశాల్ గార్ల సమక్షంలో మంగళవారం టైగర్ ప్రొటెక్షన్ బేస్ క్యాంపు వాచర్లకు వివిధ రేంజ్ లలో పని చేస్తున్న బేస్ క్యాంప్ వచర్లకి ఆయా ఆయా రేంజ్ అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా 10 లక్షల రూపాయల విలువగల జీవిత బీమా పాలసీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో మద్దిమడుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆదిత్య, అమ్రాబాద్ రేంజ్ అధికారి గురు ప్రసాద్, దోమలపెంట మన్ననూర్ రేంజ్ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై శ్రద్ధ వహించండి

నవతెలంగాణ - తిమ్మాజీపేట



మండలంలోని ఆయా గ్రామాలల్లో నర్సరీ కేంద్రాలలో పెంచుతున్న మొక్కలపై శ్రద్ధ వహించాలని ఎంపీడీవో కరుణశ్రీ సూచించారు. మండలం లోని రాళ్లచెరువు తండా ఆవంచ బుద్ధ సముద్రం నేరెళ్లపల్లి గ్రామాలలోని నర్సరీ కేంద్రాలను మంగళవారం ఎంపీడీవో పరిశీలించారు. నర్సరీ కేంద్రాలలో ఎన్ని మొక్కలు పెంచుతున్నారు వాటి సంరక్షణ బ్యాగ్ ఫీలింగ్ ఏ విధంగా చేస్తున్నారు తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శిలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శిలు సమన్వయంతో పనిచేసి మొక్కల పెంపకంపై అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, AT:KALWAKURTHY
O.S.No.131 of 2022

Between:
Smt.Vemula Rangamma ...Plaintiff
And
Vemula Adarsha Rao and others ...Defendants

To,
1.Vemula Adharsha Rao S/o Vemula Anjaneyulu,Age;30 years,Occ:Agriculture,R/o 4202,Janapriya Apartment,Block No.4,Floor No. 2,Sathyanagar,Kothapet,Hyderabad.
2.Vemula Anjan Rao @ Vemula Anjaneyulu S/o Vemula Gattaiah @ Gatta Rao,Age:55 years,Occ: Agriculture,R/o 4202,Janapriya Apartment,Block No.4,Floor No. 2,Sathyanagar,Kothapet,Hyderabad.
3.Ch.Kumar S/o Ragaiah,Age:39 years,Occ:Agriculture,R/o Chandrayanpally Village,Veldanda Mandal,Nagarkurnool district

WHEREAS,the above named plaintiff has filed the above suit against you and others for cancellation of sale deed and rectification of ROR in the suit schedule land.The said suit stands posted to on 14-02-2024 for your appearance and your are hereby directed to appear before the above court by 10-30 A.M.on the said date in person or through advocate,otherwise the matter will be decided ex-parte on the material available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for plaintiff
A.Venkateshwar Rao B.SC.,B.L.
1-71/A, Near S.B.I. Kalwakurthy-509324, Cell:9440867579

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, AT:KALWAKURTHY
I.A.No. 400 OF 2022 in O.S.No.131 of 2022

Between:
Smt.Vemula Rangamma ...Petitioner/Plaintiff
And
Vemula Adarsha Rao and others ...Respondents/Defendants

To,
1.Vemula Adharsha Rao S/o Vemula Anjaneyulu,Age;30 years,Occ:Agriculture,R/o 4202,Janapriya Apartment,Block No.4,Floor No. 2,Sathyanagar,Kothapet,Hyderabad.
2.Vemula Anjan Rao @ Vemula Anjaneyulu S/o Vemula Gattaiah @ Gatta Rao,Age:55 years,Occ: Agriculture,R/o 4202,Janapriya Apartment,Block No.4,Floor No. 2,Sathyanagar,Kothapet,Hyderabad.
3.Ch.Kumar S/o Ragaiah,Age:39 years,Occ:Agriculture,R/o Chandrayanpally Village,Veldanda Mandal,Nagarkurnool district

WHEREAS,the above named Petitioner/plaintiff has filed the above petition against you and others to restrain you form alienating the suit schedule land.The said petition stands posted to on 14-02-2024 for your appearance and your are hereby directed to appear before the above court by 10-30 A.M.on the said date in person or through advocate,otherwise the matter will be decided ex-parte on the material available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for Petitioner/plaintiff
A.Venkateshwar Rao B.SC.,B.L.
1-71/A, Near S.B.I. Kalwakurthy-509324, Cell:9440867579

నవతెలంగాణ
4
జోగులాంబ గద్వాల
బుధవారం డిసెంబర్ 20, 2023 www.navatelangana.com

ఎమ్మెల్యేకు సన్మానం



మరికల్ : మరికల్ మండల డీలర్ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డిని మంగళవారం డీసీసీ కార్యాలయంలో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముకుంద రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, కోశాధికారి సత్య రెడ్డి, నర్సింహులు గౌడ్, తిరుపతి రెడ్డి, నీలి రవికుమార్, రామచంద్రయ్య, రాజేశ్వర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, సత్తిరెడ్డి, స్వామి , వెంకట్రాములు , రాయుడు , నాగరాజ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : అంగన్‌వాడీ కేంద్రాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. మంగళవారం నారాయణపేట కేంద్రంలోని మోడల్ అంగన్వాడీ సెంటర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చిన్నారులకు అందజేసే పౌష్టికాహారాన్ని సకాలంలో అందజేయాలని ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించి విద్యార్థులకు చక్కటి విద్యా బోధన అందించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కాసేపు అదనపు కలెక్టర్ మాట్లాడి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వాడీ వేడిగా.. కౌన్సిల్ సమావేశం





నారాయణపేటటౌన్: జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమా వేశానికి నూతనంగా ఎన్నికైన నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కౌన్సిల్ సమావేశంలో వివిధ వార్డు కౌన్సిలర్లు పట్టణంలో గత ప్రభుత్వంలో అధికార పార్టీ కౌన్సిలర్ల వార్డులకు అభివృద్ధి పనుల కోసం ఎక్కువ నిధులు కేటాయించారని ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్, బీజేపీ వార్డు కౌన్సిలర్లు ఆరో పించారు. ప్రజాస్వామ్యంలో గెలుపు,ఓటములు సహజమే అని, అలా కాకుండా అధికార పార్టీ కౌన్సిలర్లకు వారి వార్డులలో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతిపక్షావార్డు కౌన్సిలర్ల వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని వాపోయారు. ఈ విషయం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నికా రెడ్డి దృష్టికి తీసుకు వస్తుండగా బీఆర్ఎస్ వార్డు కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. అనంతరం సద్దుమణిగారు. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సలీం మాట్లాడుతూ కౌన్సిలర్గా ఎన్నికై నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా తన వార్డులో అభివృద్ధి పనులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి ఐడీఎస్ఎంటి పథకం ద్వారా షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్మించడం ద్వారా మున్సిపాలిటీ సిబ్బంది జీతభత్యాలు చెల్లిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదని, మునిసిపాలిటీకి ఎలాంటి ఆదాయం సమకూరలేదని తెలిపారు. మునిసిపాలిటీలో ఏదైనా చిన్న పనులు ఉన్నను చేయి తడుపనిదే కాగితాలు కదలడం లేదని అన్నారు. సమావేశంలో వార్డ్ కౌన్సిలర్లు వాడి వేడిగా తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు.మున్సిపాలిటీలో అవినీతిని నిర్మూలించాలని ఎమ్మెల్యేను కోరారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్ రెడ్డి, రాఘువేంద్ర లు మాట్లాడుతూ తమ వార్డులలో సైతం అభివృద్ధి పనులు చేపట్టకుండా వివక్ష చూపుతున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మటన్ మార్కెట్ ప్రారంభం నోచుకోలేక వృధాగా పడి ఉన్నాయని కోట్లు వెచ్చించి నా ఉపయోగంలోకి లేకుండా పోయానని అనడంతో బిఆర్ఎస్ కౌన్సిలర్లు మేఘ, బండి రాజేశ్వరి,శిరీష, జొన్నల అనిత లు బీజేపీ కౌన్సిలర్లతో వాగ్వాదానికి దిగారు. గతంలో తమ మాజీ ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని అనవ సరంగా అభివృద్ధి పనులపై తప్పుగా మాట్లాడొద్దన్నారు. చైర్మన్ కల్పించుకొని వార్డుల వారీగా తమ సమస్యలు ప్రస్తావించాలని కోరడంతో సభ్యులు శాంతించి తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలను తీర్చాలని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వార్డులను అభివృద్ధి చేసుకుందామని, ఇకనుంచి నెల నెల కౌన్సిల్ సమావేశాలు జరపాలని, నేను కూడా అన్ని సమావేశాలకు హాజరైవుతానన్నారు. వచ్చే సమావేశం నాటికి 2014సం. నుంచి ఇప్పటివరకు ఎన్ని నిధులు వచ్చాయి, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు అన్ని తనకు ఇవ్వాలని, ఇప్పటి వరకు అభివృద్ధి చేయని వార్డ్ లకు మొదటి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అంతకుముందు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేను చైర్ పర్సన్, కౌన్సిలర్లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కౌన్సిలర్ సమావేశానికి గతంలో విలేకరులకు అనుమతి ఉండేది కాదని ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో విలేకరులకు కౌన్సిల్ సమావేశానికి అనుమతి కల్పించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికార శాఖల అధికారులు, పుర కౌన్సిలర్ సునీత మేనేజర్ యూసఫ్, ఇంజినీర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన వైద్యసేవలు అందించాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పలు వార్డులను తనిఖీ చేశారు. స్త్రీ వార్డు ఎన్సిడి క్లినిక్ అసిస్టెంట్ రూమ్, స్కానింగ్, ఆరోగ్య మహిళ, ఆరోగ్యశ్రీ, సర్జికల్ వార్డులను తనిఖీ చేశారు. జనరల్ వార్డు, ఫార్మసీ స్టోర్, వాక్సినేషన్ రూమ్, మెయిన్ సర్జికల్ స్టోర్, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో గుడ్లు, పాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. మెటర్నిటీ వార్డు, పీపీ యూనిట్ తనిఖీ చేసి హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఆర్టిపిసిఆర్ ల్యాబ్ తనిఖీ చేసి శాంపుల్ ప్రాసెసింగ్ రూమ్ పరిశీలించారు. ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నారని సూపరింటెండెంట్ అడిగి తెలుసుకున్నారు. టీ హబ్ నుంచి ఎన్ని టెస్టులు చేస్తున్నారని , క్యాజువాలిటీ, ఐసీయూ వార్డులను తనిఖీ చేసి న్యూట్రిషన్ కిట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిల్డ్రన్ హాస్పిటల్లోని ఓ.పి.వార్డులను డయాలసిస్ యూనిట్, ఐసీయూ విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రంజిత్ కుమార్ , వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఊట్కూర్ : ఈ నెల 21న(గురువారం) భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను మండలంలోని పెద్దపోర్ల గ్రామంలో మంగళవారం పీ వై ఎల్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ , పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ధన్వాడ మండలంలోని పాతపల్లి గ్రామంలో భగత్ సింగ్ విగ్రహావిష్కరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు, గ్రామ అధ్యక్షులు చిన్న బాలు, ప్రధాన కార్యదర్శి అంజప్ప, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు చంద్రశేఖర్, తిరుమలేష్, కొల రాఖి, పార్టీ నాయకులు కనకరాయుడు, బాబు, లింగప్ప, మామిడి చెట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల.. సమస్యలు పరిష్కరించాలి

- ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన నాయకులు

ఊట్కూర్ : మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు కోరారు. మంగళవారం తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్స్ , అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) అనుబంధం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించే ప్రజావాణిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎజీ భుటో, బోయిన్ పల్లి రాము మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. 8 గంటల పని విధానం అమలు చేయాలని, జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, జాతీయ పండగలు, తదితర సెలవు దినాలు వర్తింప చేయాలన్నారు. పంప్ హౌస్ లలో సేఫ్టీ కిట్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. లైన్ మన్ లకు ప్రయాణ చార్జీలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి , నరేష్ నాయక్ , రఘువర్ధన్ రెడ్డి , నందు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



ఉండవల్లి : నియోజవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. మంగళవారం మంగళవారం మండల కేంద్రంలోని పలు కాలనీలలో సందర్శించి అక్కడ రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని, వెంటనే రోడ్డేసి కాలనీ మెరుగుపరచాలని అక్కడి స్థానికులు కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన బస్సులతో ఇబ్బందులు



ఊట్కూర్ : కాలంచెల్లిన బస్సులతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. మంగళవారం మక్తల్ నుంచి నారాయణపేటకు వెళ్లే నారాయణపేట ఆర్టీసీ డిపో బస్సు కొల్లూర్ గేట్ సమీపంలోకి రాగానే ఆగిపోయింది. దీంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. కిలోమీటర్లు పూర్తయిన బస్సులు తిరుగుతున్నాయని ఆరోపణలు లేకపోలేదు.

కృష్ణస్వామికి ఘన నివాళి

ఊట్కూర్ : కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ జూబ్లీహిల్స్‌లోని కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహానికి మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండా ప్రకాష్ , ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కొరివి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ - మహిళా సాధికారత

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ, నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 22న మానవ హక్కుల పరిరక్షణ మహిళా సాధికారత కార్యక్రమాన్ని నిర్వాస్తున్నట్లు నర్మదా పేర్కొన్నారు. సీఐటీయూ ఆఫీస్ లో మంగళవారం అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ, నర్మద మాట్లాడుతూ 22/12/2023 శుక్ర వారం వాల్మీకి కమిటీ హాల్లో సెమినార్ ఉంటుందని, మానవ హక్కుల పరిరక్షణ మహిళా సాధికారత పైన ముఖ్య అతిథి సామజిక కార్యకర్త దేవి , ప్రధాన వక్త ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడతారని అన్నారు.దేశం, రాష్ట్రంలో మానవ హక్కులకు భంగం వాటి ల్లు తుందని, వాటి పరిరక్షణ, వాటిని పొందే ందుకు ఏ రకంగా ఉండాలని, మహిళా సాధికారత సాధించాలంటే రాబోయే రోజుల్లో మహిళలు చైత న్యమై సాధికారత వైపుసాగాలన్నారు.ఈ సెమినార్‌కు రాష్ట్ర అధ్యక్షు రాలు అరుణ జ్యోతి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ సదస్సును జిల్లా మహిళ లంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షురాలు ఇమేలమ్మ , ఇందిరమ్మ, తిములమ్మ , శారద తదితరులు పాల్గొన్నారు.

కళారంగాల్లో ప్రతిభ చాటాలి

- జెడ్పీ చైర్ పర్సన్ కే.వనజ , ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి



నారాయణపేటటౌన్ : విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు కళారంగా లలోనూ ప్రతిభ చాటాలని నారాయణపేట జెడ్పీ చైర్ పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్ , ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్. అర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా యువ కళాకారుల ఎంపికలు నిర్వహించారు. డీవైఎస్ఓ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్ పర్సన్ , నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికా రెడ్డి హాజరై సరస్వతీ మాత, నటరాజ, వివేకానంద చిత్ర పటాలకు పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ , ఎమ్మెల్యే మా ట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో ఏదో ఒక కళ దాగి ఉంటు ందని, దానిని వెలికితీసేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేసి వారిని ప్రోత్సహి ంచాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తన కార్యాలయానికి వచ్చి చెప్పాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నారాయణపేట నియోజకవర్గం విద్యా పరంగానే కాకుండా క్రీడా, కలారంగాల్లోనూ ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువజన ఉత్సవాల ఎంపికలకు వచ్చిన విద్యార్థులకు జెడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపిక పోటీలలో పాల్గొన్న జిల్లాలలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ అంశాలలో చక్కటి ప్రతిభ కనబర్చారు. మక్తల్ కు చెందిన ఆద్యా నృత్యాలయ విద్యార్థినిలు ధరణి, సాయిస్వప్న శ్రీ, అక్షిత, బృంద, ప్రవశ్య, హాసిని లు చక్కటి నృత్య ప్రదర్శన తో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ సలీమ్, ఎస్ జీ ఎఫ్ జిల్లా కార్యదర్శి గొడుగు నర్సింలు, బాల కేంద్రం సూపరింటెండెంట్, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు ఫర్విన్ బేగం, అనంత సేన, న్యాయనిర్ణేతలు హారతి, రాణి జ్ఞానామృత తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను ఏర్పాటు చేయాలి

- మండల అభివృద్ధి అధికారి రమణారావు



ఉండవల్లి : ప్రతిగ్రామపంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెం చేందుకు చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని జల్లాపురం, బోరవెల్లి, పల్లెపాడు, చండూరు గ్రామా ల్లోని నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో పదివేల మొక్కలు తగ్గకుండా ఏర్పాటు చేయాలని , జీవ అమృత మట్టిని సమకూర్చేందుకు స్థానిక అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. సారవంతమైన మట్టి ద్వారా మొక్క ఎదిగేందుకు అవకాశం ఉంటుందని, జీవామృత మట్టి ద్వారా మొక్క బాగా ఎదుగుదల ఉంటుందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పదివేలకు తగ్గకుండా మొక్కలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం సాయంత్రం వేళలో తేమ ఉండేటట్లు చూడాలని , మొక్కలు పెరిగే విధంగా పరిశీలించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మొక్కలు లేకపోతే అందుకు బాధ్యత స్థానిక అధికారులదేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి టీఏ రమేష్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , వన సేవకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి : ఎంఈఓ

ఉండవల్లి : ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. మంగళవారం మానవపాడు మండలంలోని చం దూరు పల్లెపాడు పాఠశాల సందర్శించి అక్కడి విద్యార్థుల విద్యా బోధనలను పరిశీలించారు. విద్యార్థులతో చదివించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం వేళలో అల్పాహారం రాగిజావ పరిశీలించి నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు భోజనం, విద్యాబోధనలపై ఇబ్బందులుఅడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యా యులు సమయ పాలన పాటించి విద్యార్థులకు విద్యాబోధనలో ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

- మక్తల్ ఎస్సై - 2 ఆచారి



ఊట్కూర్ : విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొదించుకోవాలని మక్తల్ ఎస్సై 2 ఆచారి అన్నారు. మంగళవారం మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్ ఐ 2 ఆచారి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయ పాలన, అమ్మాయిలు, మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి చదువుపై దృష్టి సారించాలని, తోటి విద్యార్థులతో చదువులో పోటీ పడాలని సూచించారు. తల్లిదం డ్రులు, పెద్దలు, గురువులను గౌరవించడంతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. తోటి విద్యార్థులతో స్నేహభావంతో మెలగాలన్నారు. విద్యార్థి దశ నుండే ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శరీరదారుఢ్యంతో పాటు చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లను ఎక్కువగా వినియోగించరాదని, వాటిని సక్రమంగా వినియోగించుకోకుంటే అనేక అనార్థాలు జరుగుతున్నాయన్నారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసుల దృష్టికి తీసుకువస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహనకల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్‌తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యా నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హరితరానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్‌ను కేటాయించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి చెత్త పొడి చెత్త, హరిత హారం లో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కేసీఆర్ నేతృతంలో పార్టీలకతీతంగా అన్ని గ్రామపంచాయతీలో అభివృద్ధిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అమలు చేసి కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం తరపున అన్ని గ్రామాలలో అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతు వేదికలు, బస్తీ దవఖానా ఏర్పాటుచేసి ప్రపంచ దేశాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని సర్పంచ్,అధికారులు సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేసినప్పుడే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఆదర్శ గ్రామంగా మారుతాయన్నారు. గతంలో 60 ఏళ్ల పాలించిన నాయకులతో సాధ్యం కానీ గ్రామాల అభివృద్ధి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సాధ్యమైందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని కేసీఆర్ సారథ్యంలో నిజం చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంతో కొంత ఇబ్బంది కలగవచ్చని, ప్రతి ఒక్కరూ వాటిని ఎదుర్కొని ముందుకు వెళ్లాలని, అన్ని విధాలుగా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సహా య సహకారాలతో గ్రామాలను అభివృద్ధి చేసుకొని అభివృద్ధి వైపు అడుగు వేద్దామని ఆకాంక్షించారు. గద్వాల నియోజకవర్గ ప్రజలందరూ ఆశీస్సు లతో నాకు మరొసారి అవకాశం కల్పిస్తున్నందుకు పేరుపేరునా ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ రమేష్ నాయుడు, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ ఎంపీపీ దామోదర్, మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపి రెడ్డి , మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు అశోక్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సెక్రెటరీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మెరుగైన సేవలు

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



జోగులాంబ గద్వాల : దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ చీర్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిల్లా లో ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులు , వయోవృద్ధులు , ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మేనరికం పెళ్లిళ్లతోనే 50 శాతం అంగవైకల్యం కలుగుతుందని అన్నారు. డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరగాల్సి ఉండగా ఎన్నికలున్న సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దివ్యాంగులు సామాజికంగా, శారీరకంగా , కుటుంబ పరంగా ఎలాంటి వివక్షతలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అంగ వైకల్యం ఉన్నంత మాత్రాన దివ్యాంగులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని, మనసుంటే మార్గముంటుంది అనే విదంగా అవరోధాలను ఎదుర్కొని ముందుకు వెళ్లాలని అన్నారు. దివ్యాంగులు నిత్య చైతన్యవంతులుగా ఉండేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. దివ్యాంగుల సాధికారత కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య భద్రత మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని, వారి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా చెస్, క్యారమ్స్, షాట్ పుట్స్, 100 మీ, 200 మీటర్ల పరుగు పందెం వంటి క్రీడల పోటీలలో దివ్యంగులు పాల్గొని గెలుపొందిన వారికీ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీ.ఈ.ఓ కాంతమ్మ , జిల్లా సంక్షేమ శాఖ అధికారి ముసాయిదా బేగం , జిల్లా క్రీడా అధికారి బీ.ఎస్ ఆనంద్ , డా.రాజు ,డా. హేమలత, అందుల పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు , దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర

గట్టు : శివదీక్ష చేపట్టిన శివస్వాములు మంగళవారం మాచర్ల నుంచి శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరారు. మండలంలోని మాచర్ల గ్రామంలోని రామలింగ శివాలయంలో శివ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి అభిషేకం చేసి అనంతరం శివ స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరుముడులను కట్టుకొని గ్రామం నుంచి శ్రీశైలం వరకు పాదయాత్ర గా బయలుదేరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణ పేట
బుధవారం | డిసెంబర్ 20,2023 | www.navatelangana.com

శబరి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వాములు శివ యాత్రకు బయలుదేరారు. అయ్యప్ప దీక్షలు ధరించిన స్వాములు నెల రోజులుగా నియమ నిష్టలతో పూజలు చేస్తూ వచ్చారు. దీక్షలు ముగిసిన నేపథ్యంలో మంగళవారం అయ్య ప్ప మాలదారులు గురు స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి తలపై ధరించారు. బృందా లుగా ఉన్న స్వాములు ప్రత్యేక వాహ నాల్లోశబరి యాత్రకు బయలుదేరారు. స్వాముల కుటుంబీకులు కూడా పూజల్లో పాల్గొని అయ్యప్ప స్వామి తో పాటుగా దీక్ష దారులను పూజించారు.

రేవంత్ రెడ్డి సీఎం కావడంపై కాంగ్రెస్ నేతలు..

నవ తెలంగాణ- వెల్దండ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి కావడం పట్ల కల్వకుర్తి నియోజకవర్గ , వెల్దండ కాంగ్రెస్ నేతలు మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం జె పి దర్గా వద్ద కందూరు చేసి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నేతలు వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, కౌన్సిలర్ శానాజ్ ఖాన్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, ఉప సర్పంచ్ అలీ లు పాల్గొన్నారు.

అవినీతిపరుల భరతం పడతా..

- దేవాలయ భూములను కాపాడుతా
- ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వాడుకోవాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన అవినీతిపరుల భరతం పడతానని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఊరుకొండ మండలానికి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే ఆంజనేయ స్వామి ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనుచరులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆంజనేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయల పేరుతో రెండు లక్షలు, లడ్డు ప్రసాదాల పేరుతో మూడు లక్షల 75వేలు, స్వామివారి కండువాల పేరుతో లక్ష 76వేలు స్వాహా చేశారని అట్టి స్వామి వార ఆదాయాన్ని తిరిగి రికవరీ చేసేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేవాలయానికి సంబంధించిన కండువాలు నాతోపాటు ఎవ్వరికి కప్పసిన అవసరం లేదని.. మా కండువాలు మేమే తెచ్చుకొని స్వామివారి పాదాల దగ్గర ఉంచి వేసుకుంటామని పేర్కొన్నారు. దేవాలయానికి సంబంధించిన భూములను వెంటనే సర్వే చేసి బోర్డులను బిగించాలని తాసిల్దార్ కు, రెవెన్యూ సిబ్బందికి, ఆలయ ఈఓకు సూచించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కబ్జా చేసిన దేవాలయానికి సంబంధించిన భూములన్ని కాపాడుతానాని తేల్చి చెప్పారు. దేవాలయానికి సంబంధించిన ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈవో గారికి వివరించారు. భూకబ్జాదారులకు, అవినీతి అక్రమాలకు పాల్పడే దోపిడీదారులకు భయపడే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. వారం రోజుల్లో దేవాలయ భూములను సర్వే చేసి బోర్డులను బిగించాలని తాసిల్దార్ గారికి, దేవాలయానికి సంబంధించిన ఆదాయం వృధా చేయకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈవో గారికి ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వంలో చేసిన అవినీతి అక్రమాలను బయటకు తీసి అక్రమార్కుల ఆటలు కట్టిస్తానని తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి మినీ కేంద్రాల బలోపేతం కోసం సర్వే

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న మిని కేంద్రాలను సర్వే చేయడం జరుగుతుంది. ఈరోజు తిమ్మాజిపేట మండలం లో ఉన్న తుమ్మలకుంట తండా, బిజినేపల్లి మండలంలో ఉన్న కారుకొండ తండా అలాగే ఇప్పల తండా లలో ఉన్నటువంటి అంగన్వాడి మినీ కేంద్రాలను పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.విజ్ఞాన్ సందర్శించి ఆయా కేంద్రాలలో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లు పిల్లల పైన తీసుకుంటున్నటువంటి శ్రద్ధ, బోధన, పూర్వ ప్రాథమిక విద్య పిల్లలకు ఏ విధంగా అందిస్తున్నారు, పిల్లల్లో సృజనాత్మకత ఏ స్థాయిలో ఉంది అనేటువంటి విషయాలను మరియు గర్భవతులకు, అదే విధంగా బాలింత తల్లులకు ఇస్తున్నటువంటి సేవల గురించి అక్కడున్నటు వంటి లబ్ధిదారులను అడిగి తెలుసుకోవటం జరిగింది. అదేవిధంగా పనిలో నాణ్యత లేనటువంటి అంగన్వాడీ కేంద్రాలని అబ్జర్వేషన్ చేయటం జరిగింది. ఇట్టి కేంద్రాలను బలోపేతం చేయడం కోసం వివిధ స్థాయిలలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, పద్మ అదేవిధంగా జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ ఈ శంకరయ్య పాల్గొన్నారు.

ఉద్యాన పంటల్లో సబ్సీడీ పథకాలపై అవగాహన



నవతెలంగాణ- బిజినేపల్లి

ఉద్యాన పంటల సాగు చేపట్టిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీ పథకాలపై కేవీకే ఉద్యాన వన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిశంకర్ రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. మండలంలోని కారుకొండలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాల గురించి వివరించారు. సూక్ష్మ సేద్యం ద్వారా ఎక్కువ విస్తీర్ణంలో పంటల సాగు చేపట్టేందుకు అవసరమైన స్పింకర్లు, పైపులు, ఇతర పరికరాలను సబ్సీడీపై అందించి ప్రొత్సహిస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ల ద్వారా క్రిమి సంహారకాలను పిచికారి చేసుకోవడం ద్వారా మందుల వృదా తగ్గడంతో పాటు పంటకు పూర్తిగా పిచికారి అవుతుందని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన యాసంగి పంటలను పరిశీలించి సూచనలు, సలహాలు రైతులకు ఇచ్చినట్లు తెలిపారు. పోర్టబుల్ తృణధాన్యాల గ్రైండర్పై అవగాహన మండలంలోని బానాపూర్లో పోర్టబుల్ గ్రైండర్ పని విదానం, దాని వలన కలిగే లాభాలను వ్యవసాయ మహిళలకు, రైతులకు మంగళవారం వీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఇజ్యోత్న ప్రత్యేకగా చేసి అవగాహన కల్పించారు. పంట పొలాల్లో పండించిన తృణధాన్యాలను గ్రైండర్ ద్వారా మట్టి, చెత్త చెదారం లేకుండా సులభంగా తక్కువ సమయంలో శుభ్రం చేసుకోవచ్చని అన్నారు. సాంప్రదాయ పద్ధతి అయిన చాట, జల్లెడలతో శారీరక శ్రమతో పాటు చేతులు, మెడ నొప్పులు వస్తాయని వివరించారు. శుభ్రమైన దాన్యానికి అధిక ధరకు విక్రయించుకోవడం వల్ల అధిక లాబాలను ఆర్జించవచ్చని తెలిపారు.

చూచి రాతతో విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయవచ్చు

- ఆమనగల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు
- జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చూచి రాత పరీక్ష

నవతెలంగాణ-ఆమనగల్

చూచి రాత పరీక్షతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని ఆమనగల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆమనగల్ పట్టణంలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చూచి రాత పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బాల్ రామ్ హాజరై మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులకు చూచి రాత పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గత 11 సంవత్సరాలుగా చూచిరాత పరీక్షలు నిర్వహిస్తున్న జ్ఞాన వాహిని ఫౌండేషన్ సభ్యులను వారు అభినందించారు. ఆమనగల్, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థులు చూచిరాత పరీక్షకు హాజరైనట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి విచ్చేసిన విద్యార్థుల సౌకర్యార్థం మాజీ ఎంపీపీ తల్లోజు లలితమ్మ వెంకటయ్య మధ్యాహ్న భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు డి.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు సత్యనారాయణ, కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి రవీందర్, సభ్యులు కే.సత్యం, బి.నరసింహ, రంగారావు, జగదీష్, యాదగిరి, దినేష్ శ్రీనివాసులు, సాయిబాబా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి : మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. మండలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన సందర్భంగా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇటమని మల్లేష్ యాదవ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి, పోచారం గిరిధర్ రెడ్డి పోతుగంటి మల్లేష్ పోతుగంటి జంగయ్య,బోల్ల పోచయ్య, బోల్ల రవి, పాండు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో హైదరాబాద్ వాస్తవ్యులు బొక్క భూపాల్ రెడ్డి 80వ పుట్టినరోజు సందర్భంగా ఆయన వెల్జాల్ గ్రామంలో వృద్ధులు వితంతువులు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు దుప్పట్ల పంపిణీతో పాటు, ఐదు మంది నిరుపేద ఆడపిల్లల పెండ్లిలకు రూ. 10 వేలతో సామాన్లు ఇప్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, స్నేహితులు సుధాకర్ రెడ్డి, పెంటరెడ్డి, గ్రామ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ మలికేడి అంబాజీ ,ఉపసర్పంచ్ అజీజ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ మూర్తి, గ్రామ పెద్దలు అన్నం వెంకటరెడ్డి, అశోక్, బాబు, వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, గ్రామ నాయకులు అశోక్, లింగం యాదవ్, వద్దే రాజు, మల్లేష్, స్వామి ,కుమార్, ఆయిల్ రవి, బొక్క భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్ కు భారత రత్న ప్రకటించాలి

- శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ,మోటివేషనల్ స్పీకర్ ఫిజిక్స్ అరుణ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు



నేటి విశ్వ విఖ్యాత మేధావులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తూ, ఆధునిక ఫిజిక్స్ లో అనువర్తనాలు గా వుండే గణిత సిద్ధాంతాలను ప్రతిపాదించిన విదేశీ మేధావులు మెచ్చిన భారతరత్నం, విశ్వ మేధావి శ్రీనివాస రామానుజన్ కు భారత రత్న ప్రకటించాలని శ్రీ శ్రీనివాస వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ,మోటివేషనల్ స్పీకర్ ఫిజిక్స్ అరుణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రామానుజన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ కళాశాల లో రామానుజన్ -ది మ్యాన్ ఆఫ్ ఇన్ఫినిటీ అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి మోటివేషనల్ స్పీకర్ ఫిజిక్స్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ రామానుజన్ జయంతి సందర్భంగా గత ఇరవై సంవత్సరాలుగా తన మిత్రులతో కలిసి వివిధ విద్యా సంస్థల్లో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించామని,నిరుపేద కుటుంబంలో పుట్టి గణితాన్ని శ్వాసించి,నేటి ఆధునిక ప్రపంచానికి ఆదర్శంగా ఎదిగిన రామానుజన్ జీవితమే గణితమని అన్నారు.రామానుజన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించి,రామానుజన్ జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థులకు పంచారు.ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన జితేందర్ రెడ్డి, శివరాం,అయిజాజ్ షరీఫ్, మెహబూబ్ లకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం.సుంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఈ దేశ శాస్త్రవేత్తల కృషి ని గుర్తించి భవిష్యత్ తరాలకు దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలు గా ఎదగాలన్నారు.రెండు దశాబ్దాలుగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఫిజిక్స్ అరుణ్ కుమార్ ను అధ్యాపక బృందం సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.సుంకన్న,మోటివేషనల్ స్పీకర్ ఫిజిక్స్ అరుణ్ కుమార్, కళాశాల కో ఆర్డినేటర్ రాఘవేందర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పెద్దయ్య గౌడ్

నవ తెలంగాణ- వెల్దండ

ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ గౌడ సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షునిగా పబ్బు పెద్దయ్య గౌడ్ ఎన్నికయ్యారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ సమక్షంలో ఎర్రవల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పర్వతాలు గౌడ్, రామచంద్రయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు గౌడ్, కార్యదర్శిగా వెంకటయ్య గౌడ్, కోశాధికారులుగా పబ్బు రాజు గౌడ్, అభిలాష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా పెద్దయ్య గౌడ్, ప్రచార కార్యదర్శులు గా వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా మహేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులని పూలమాల శాలువలతో సన్మానించారు. గౌడ కులస్తులంతా తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు తిర్మన్ దాస్ నాగరాజు గౌడ్, మట్ట మదన్ గౌడ్ మండల నాయకులు పాల శ్రీను గౌడ్, భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

హోరా హోరీగా కబడ్డీ పోటీలు

- ఉమ్మడి జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలు
- ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో గద్వాల జట్టు, బాలుర విభాగంలో నారాయణపేట జిల్లా జట్టు విజేత
- బాల బాలికల కబడ్డీ పోటీల్లో 2వ స్థానాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా

నవ తెలంగాణ కందనూలు

అండర్-17 నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ నారాయణపేట వనపర్తి గద్వాల ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీల విజేతలుగా బాలికల విభాగంలో గద్వాల జిల్లా జట్టు, బాలుర విభాగంలో నారాయణపేట జిల్లా జట్టు సొంతం చేసుకున్నాయని నాగర్ కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు మంగళవారం సాయంత్రం తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం ఈ పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. ఉదయం నుంచి రాత్రి 6 గంటల వరకు వివిధ దశల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఫైనల్స్‌లో బాలురు నారాయణపేట, నాగర్ కర్నూల్ జట్లు తలపడగా 26-24 పాయింట్లతో విజయం సాధించింది. అలాగే బాలికల విభాగంలో గద్వాల, నాగర్ కర్నూల్ జట్లు పోటీపడగా అందులో 28-24 పాయింట్లతో గద్వాల జిల్లా జట్టు విజేతగా నిలిచింది. టోర్నీ రన్నర్స్‌గా బాలుర విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు, 3వ స్థానంలో గద్వాల జిల్లాజట్లు నిలిచాయి. బాలికల విభాగంలో రన్నర్స్‌గా నాగర్ కర్నూల్ జిల్లా జట్టు, మూడవస్థానంలో నారాయణపేట జిల్లా జట్లు నిలిచాయి. విజేతలకు టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ నిరంజన్ యాదవ్, ఎస్ పి సి కార్యదర్శి ప్రసాద్ గౌడ్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పాండు లు చాంపియన్ కప్‌లతో పాటు మెమెంటోలు, షీల్డులు అందజేశారు. ఈనెల 23వ తేదీన హనుమకొండలో రాష్ట్రస్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ పోటీలకు ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు, ఎస్ పి సి కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యాదయ్య వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్, రమేష్ వెంకటయ్య నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ వనపర్తి గద్వాల నారాయణపేట జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

అర్హులైన లబ్ధిదారులకు మైనార్టీ సబ్సిడీ రుణాలు

- జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు మక్సూద్ హుస్సేన్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ తొమ్మిదేన్నరేళ్లలో మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వలేదని, కేవలం ఎన్నికల రెండు నెలల ముందు మైనార్టీలను మభ్యపెట్టడానికి అరకొరగా ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మక్సూద్ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు మైనార్టీలకు ఇచ్చిన లక్షరూపాయల ఆర్థిక సాయం చెక్కులు ల్యాప్స్ అయినట్లు తెలిపారు. దీనిపై మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాట లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ లక్ష సాయం ఆరు నెలల ముందు ఇవ్వకుండా కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు కోసం మైనార్టీలకు నామమాత్రంగా చెక్కులు ఇచ్చారని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈ జిల్లాలోని మైనార్టీ నిరుద్యోగ యువత సంక్షేమానికి ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు, లక్షసాయం అందజేసినట్లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై విచారణ జరిపిస్తుందన్నారు.

అర్హులైన లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లు మంజూరైన పథకాలపై ఆడిట్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం, మంత్రుల దృష్టికి తీసుకెళుతామని అన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయంలో రెండుసార్లు ముస్లిం వ్యక్తికి టికెట్ ఇచ్చే అవకాశం ఉన్న ఇవ్వలేదని, ఓడి పోతాడని తెలుసుకొని టికెట్ ఇచ్చినట్లు ఆరో పించారు. కానీ ఉద్యోగం వదిలి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చి ముస్లింలను మోసం చేసినట్లు విమర్శించారు. కేసిఆర్ చేసిన ఈ మోసాన్ని ముస్లిం మత పెద్దలు గుర్తించి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చినట్లు గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు అజహర్ అహ్మద్, సమీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా ఉంటాం



నవతెలంగాణ - వంగూరు

ఇటీవల మరణించిన ఉపాధ్యాయుడు కుటుంబం రోడ్డుపై పడవద్దని పి ఆర్ టి యు టీచర్ల అసోసియేషన్ తరపున వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి 157500 రూపా యలను పిఆర్‌టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరు మండలంలోని దిండి చింతపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. పిఆర్‌టియు టిఎస్ సంఘ క్రియాశీల సభ్యులు ఏదైనా కారణంచేత అకాల మరణం చెందితే వారి కుటుంబాలను ఆదుకోవాలనే సత్సంకల్పముచే రాష్ట్ర సంఘ పెద్దలు మన సంఘం తరుపున ఒకలక్ష రూపాయలను ఆ బాధిత కుటుంబాలకు ఇచ్చి వారికి అండగా నిలబడాలని నిర్ణయించడం జరిగింది అన్నారు వంగూరు మండల శాఖ ఇచ్చిన ఒక్క పిలుపుతో జిల్లా లోని సహృదయం గల మన సంఘ సభ్యులు వారికి తోచిన రీతిలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది .అలా కూడిన మొత్తం పైసలు 57500/-రూపాయలను కూడా రాష్ట్ర సంఘం అందించే లక్ష రూపాయల చెక్ తోపాటు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు బల్మోర్ రామచందర్ రావు ,పత్రిక సంపాదక వర్గ సభ్యులు శ్రీ దొడ్డ సత్యనారాయణ రెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బీచ్యా నాయక్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లాల్ సింగ్ వంగూరు మండల అధ్యక్షులు అనంత ప్రవీణ్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి క్యామ మల్లయ్య ,ప్రభాకర్ రెడ్డి మరియు రాష్ట్ర ,జిల్లా ,వివిధ మండలాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఔషధ మొక్కలు నాటుకుందాం- పుడమి తల్లిని కాపాడుకుందాం

- కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షులు లీల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఔషధ మొక్కలు నాటుకుందాం మన ఆరోగ్యంతో పాటు పుడమి తల్లిని కాపాడుకుందాం అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెన్యువల్ అధ్యక్షులు లీలా లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ప్రభుత్వం మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవాల్యూషన్ వారి సౌజన్యముతో యంగ్ ఎర్త్ లీడర్ పైలట్ ప్రాజెక్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షులు లీల లక్ష్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి జగన్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యంగ్ ఎర్త్ లీడర్ అనే అంశం పైన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షులు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మనమందరం భూమికి లీడర్లుగా ఉంటూ భూమిపై ఉన్న ప్రతి వస్తువును రక్షించుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉంది మరియు మన వనరులను రక్షించుకొని భావితరాలకు అందించే విధంగా ఉండాలి, మన పాఠశాల ఆవరణలో మనకు నిజజీవితంలో అవసరమయ్యే ఔషధ మొక్కలు నాటి మన జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అంతేకాక ప్రకృతిని కాపాడుకొని ఈ పుడమి తల్లిని రక్షించుకుందాం ఆయన అన్నారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భూమి కాలుష్యాన్ని, గాలి కాలుష్యాన్ని మరియు నీటి కాలుష్యాన్ని నివారించడానికి మన వంతు కర్తవ్యం మనం నిర్వర్తించాలన్నారు నేలతల్లిని సుభిక్షంగా ఉంచగలిగితే ఏ కాలుష్యమైన నివారించవచ్చు అన్నారు. వందేమాతరం ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ జగన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిరోజు ప్రతి ఒక్కరు కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, ఇతర ఉపాధ్యాయులు మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

